## క్లుప్తంగా

### చిరుమర్తి వాసికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న నరేందర్‌రెడ్డి

**వేములపల్లి (మాడుగులపల్లి) :** మాడుగులపల్లి మండలంలోని చిరుమర్తి గ్రామ పరిధిలోని జాలుబావిగూడెంకు చెందిన మోదుగు చెందిన మోదుగు నరేందర్‌రెడ్డి ×డిజైన్, సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవాల్యుషన్ ఆఫ్ సమ్ నావల్ హెటిరో సైక్లిక్ కాంపౌండ్స్ మాజీ మాన్టీ కాన్సర్ అండ్ మాన్టీ మైక్రోబియల్ ఏజెంట్స్× అనే అంశంపై డాక్టర్ కవిత పర్యవేక్షణలో చేసిన పరిశోధనలకు గాను చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ నుంచి రసాయన శాస్త్రంలో పీహెచ్‌డీ డాక్టరేట్ పొందాడు. ఈ సందర్భంగా చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ విక్రమ్‌రెడ్డి, వైస్ ఛాన్స్లర్ దామోదర్, వీరవెంకటయ్య, క్రిస్టోఫర్ రూబెన్, రవీందర్‌రెడ్డి, జగదీశ్వర్, సుందర్ రామ్, ఎ.రాజు, రాంబాబు తదితరులు డాక్టరేట్ పొందిన నరేందర్‌రెడ్డిని అభినందించారు.

### సమస్యలు పరిష్కరించాలి

**త్రిపురారం:** మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిడమనూరు ఆదర్శ పాఠశాలలో గురువారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీఎంటీపీటీఎస్ నేతలు మాట్లాడుతూ.. మోడల్ స్కూళ్లను విద్యాశాఖలో విలీనం చేసి 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలన్నారు. ఒకే నోటిఫికేషన్ కింద ఎన్నిక కాబడి, తగిన మెరిట్ అర్హత ఉన్నప్పటికీ అడ్మినిస్ట్రేటివ్ కారణాలతో దశల వారీగా నియామకాలు చేపట్టడంతో జరిగిన నష్టాన్ని నోషనల్ సర్వీస్ కల్పించి న్యాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల, అధ్యాపకులు ఖలీల్ అహ్మద్, సయ్యద్ సలీం, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, శేఖర్, ఏడుకొండలు, నరేష్, నాగుర్ వలి, సైదానాయక్, వెంకటేశ్వర్లు, సంధ్య పాల్గొన్నారు.

### గ్రూప్–2 పరీక్షలకు సర్వం సిద్ధం

**మిర్యాలగూడ :** ఈనెల 15, 16 తేదీల్లో జరగనున్న గ్రూప్–2 పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. గురువారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మిర్యాలగూడ మండల పరిధిలో మొత్తం 28 పరీక్ష కేంద్రాల్లో 7942 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. ఓఎంఆర్ షీట్లు 8వేలు రాగా డీఎస్పీ రాజశేఖర్‌రాజు ఆధ్వర్యంలో భద్రపరిచినట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోఆర్డినేటర్లుగా వెంకటరమణ, తహసీల్దార్ హరిబాబులు వ్యవహరించనున్నట్లు పేర్కొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభం

**పెద్దవూర :** ప్రజాపాలనలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల సర్వే మొదలైంది. పెద్దవూర మండలం చలకుర్తి గ్రామపంచాయతీలో గురువారం గ్రామ కార్యదర్శి ఇందిరమ్మ ఇంటికోసం దరఖాస్తు చేసుకున్న వారి జాబితా ప్రకారం క్షేత్రస్థాయికి వెళ్లి, అర్హుల వివరాలను సేకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లలిత వెంకట్‌రెడ్డి, లక్ష్మయ్యయాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, యాదవ్, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఖో ఖో క్రీడాకారిణి వైశాలికి సన్మానం


వైశాలిని సన్మానిస్తున్న ఎంఈఓ

**మిర్యాలగూడ :** దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడల ముగింపు సందర్భంగా గురువారం రాష్ట్ర స్థాయి ఖోఖో జూనియర్స్ కెప్టెన్‌గా ఎంపికైన నూకల వైశాలిని ఎంఈఓ బాలాజీనాయక్ శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశాలి రాష్ట్ర స్థాయి ఖో ఖో జట్టుకు ఏడుసార్లు ఎంపిక కావ డం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకట్‌రెడ్డి, పీఈటీలు నాగలక్ష్మీ, రాంరెడ్డి, షమ్మీముక్తల్, సురేష్, రాము, కోచ్ స్వామి, జిల్లా ఖోఖో కోచ్ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**హాలియా :** మండలంలోని హాలియా, యాచారం సబ్‌స్టేషన్ల పరిధిలోని వివిధ గ్రామాలకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ధన్‌రాజ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హాలియా, యాచారం సబ్‌స్టేషన్ల పరిధిలోని 33కేవీ ఏఈయచ్‌టీ సబ్‌స్టేషన్ మెయింటనెన్స్ కారణంగా హాలియా మున్సిపాలిటీ, యాచారం సబ్‌స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

# రాజకీయ నాయకులు సహకరించాలి

**దేవరకొండ :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు,నాయకులు అధికారులకు సహకరించాలని దేవరకొండ ఎంపీడీఓ డానియల్ అన్నారు.గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని 39గ్రామపంచాయతీల పరిధిలో మొత్తం 306 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాల మార్పు,ముసాయిదా రూపకల్పన వంటి అంశాలపై ఆయన చర్చించారు.ఈ సమావేశంలో ఆయా పార్టీల నాయకులు చందునాయక్, శ్రీధర్‌రెడ్డి, సీత్యానాయక్, సైదులుగౌడ్, శ్రీనివాసులు, సీత్యానాయక్ పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలుంటే తెలపాలి**

**మిర్యాలగూడ :** గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల సందర్భంగా మిర్యాలగూడ మండలంలోని గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా వెలువరించిన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమేష్ అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు, సందేహాలు ఉంటే శుక్రవారం సాయంత్రంలోపు అభ్యంతరాలను దరఖాస్తు రూపంలో గ్రామ పంచాయతీ కార్యదర్శికి సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో పి.కరుణాకర్ రావు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**త్రిపురారం :** ఓటరు లిస్టులో ఏమైనా తప్పొప్పులు ఉంటే సమాచారం ఇవ్వాలని త్రిపురారం మండల ప్రత్యేక అధికారి వందనం శ్రీదేవి అన్నారు. గురువారం రాష్ట్ర ఎన్నికల ఆదేశానుసారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో నూతన ఓటర్ల నమోదు, వార్డుల మార్పు, పోలీంగ్ స్టేషన్ల పెంపు, పోలింగ్ బూత్‌లో వసతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. అయితే త్రిపురారం మండల కేంద్రంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశానికి మండల అధికారులు సమాచారం ఇవ్వడలేదని, మాజీ ప్రజాప్రతినిధులను పట్టించుకోవడంలేదని కొందరు ప్రజా ప్రతినిధులు వాపోయారు. మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న బీఆర్ఎస్ నాయకులకు సైతం సమాచారం లేదని ఓటర్ లిస్టులో నిర్వహణ సరిగా లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ కుమారి, ఎంపీఓ సుదీర్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముడిమళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, ఆలంపల్లి జానయ్య, మడుపు శ్రీనివాస్, అనంత రెడ్డి, దైద శ్రీను, బలరాం నాయకులు పాల్గొన్నారు.

**నిడమనూరులో అఖిలపక్ష సమావేశం**

నిడమనూరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఓటరు లిస్టుల నిర్వహణ, వార్డుల మార్పు, పోలింగ్ బూత్‌లలో వసతుల కల్పనపై నిడమనూరు ఎంపీడీఓ వెంకటేశం పలు రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ఓటరు లిస్టులపై అధికారులకు సమాచారం ఇవ్వాలని రాజకీయ పార్టీల నాయకులను కోరారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** మండల కేంద్రం లోనీ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీల సాధారణ ఎన్నికల పోలింగ్ స్టేషన్లపై అభ్యంతరాలకు సూచనలపై రాజకీయ పార్టీ నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుజాత మాట్లాడారు. మండలంలో 33 గ్రామ పంచాయితీ లకు గాను 270పోలింగ్ స్టేషన్లు41726 ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. గ్రామాలోలని పోలింగ్ స్టేషన్లో పై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న రాతపూర్వకంగ తెలపలన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్, అధికారులు పాల్గొన్నారు.


మిర్యాలగూడ : సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రమేష్


దేవరకొండ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ డానియల్


త్రిపురారం : సమావేశంలో పాల్గొన్న ప్రత్యేకాధికారి శ్రీదేవి, అధికారులు

# చెత్తను ఉపయోగకరంగా మారుస్తున్నాం

● మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ :** డంపింగ్‌యార్డులోని తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి వాటిని ఉపయోగకరంగా మారుస్తున్నామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఆయన పట్టణంలోని డంపింగ్‌యార్డును మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. గతంలో డంపింగ్‌యార్డు అస్తవ్యస్తంగా ఉండి మున్సిపల్ వాహనాలు వెళ్లేందుకు కూడా వీలు లేకుండా ఉండేదని వాటి ద్వారా వచ్చే దుర్వాసన, వాటిని కాల్చడం వల్ల వచ్చే కాలుష్యంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. 8 నెలలుగా డంపింగ్ యార్డును సందర్శించి ఎవరికీ ఇబ్బందులు లేకుండా డంపింగ్‌యార్డులో మార్పులు తీసుకొచ్చామన్నారు. కూరగాయలతోపాటు తడి చెత్తల ద్వారా కంపోస్టు ఎరువులను తయారు చేస్తున్నామని, పొడి చెత్తలోని ప్లాస్టిక్ వస్తువులను, కవర్లను వేరు చేస్తున్నామన్నారు. ఇలా చేయడం వల్ల చెత్త ఎక్కువగా పేరుకపోకుండా వాటిని ఉపయోగకరంగా మార్చుకోవచ్చన్నారు. ప్రజలు తమ ఇంట్లోని తడి,పొడి చెత్తను వేరు చేసి చెత్త బండిలో వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.


డంపింగ్‌యార్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, అధికారులు

# విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే అధిక ప్రాధాన్యం


విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

**పెద్దవూర :** నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి ఎమ్మెల్యే కుందూరు జయవీరెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా–పెద్దవూర మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే కుందూరు జయవీరెడ్డి తన సొంత ఖర్చులతో ఉచితంగా అందించిన దుప్పట్లు విద్యార్థులకు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కేజీబీవీలలో చదువుతున్న నియోజకవర్గంలోని 7,300మంది నిరుపేద విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ కార్యాక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి,ప్రిన్సిపాల్ మమతానాయక్,కార్యదర్శి విజయకుమార్,నాయకులు చామల సువర్ణ,కిలారి మురళి,నాగరాజు,ఉంగరాల శ్రీను,కోట అంజి పాల్గొన్నారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి

**కొండమల్లేపల్లి :** డిసెంబర్ 30న నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించే సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి కోరారు. గురువారం చెన్నారం సీపీఐ గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం త్వరితగతిన ఎస్ఎల్‌బీసీ, పెండ్లిపాకల ప్రాజెక్టు, కిష్టరాయినిపల్లి ప్రాజెక్టు పనులను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్‌రెడ్డి, కల్లు చరణ్‌రెడ్డి, వీరస్వామి, ఇద్దయ్య, పరిపూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

**సీపీఐ బలోపేతానికి కృషి చేయాలి**

**డిండి :** భారత కమ్యూనిష్టు పార్టీ(సీపీఐ) బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి కార్యకర్తలకు సూచించారు. గురువారం మండల పరిధిలోని శేషాయికుంట గ్రామంలో నిర్వహించిన ఆ పార్టీ నూతన సభ్యత్వ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం పార్టీ సభ్యత్వదారులకు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి బొల్లే శైలేష్, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎనమల్ల నవీన్, చంద్రయ్య, అంజయ్య,ఇదమయ్య, అనిల్, శంఖరయ్య, తిర్పతయ్య తదితరులు పాల్గొన్నారు.


డిండి : సభ్యత్వ కార్డును అందజేస్తున్న కనకాచారి

# క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్

**చింతపల్లి :** గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకే సీఎం కప్ క్రీడాపోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మైదానంలో గురువారం మండల సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరుడు అంజయ్య,ఎంపీడీఓ సుజాత, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి, చంద్రయ్య, తస్లీమ్, మాజీ ఎంపీటీసీ సదానందం, వివిధ పాఠశాలల పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలి**

**దేవరకొండ :** విద్యార్థులు, యువత క్రీడాస్ఫూర్తిని అలవర్చుకోవాలని తద్వారా ఏదైనా సాధ్యపడుతుందని ఎంపీడీఓ డానియల్, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన మండల స్థాయి సీఎం కప్ క్రీడలు ముగిశాయి. గురువారం వివిధ క్రీడల్లో గెలుపొందిన జట్లకు వారు బహుమతులు ప్రదానం చేసి మాట్లాడారు. గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడల్లో మరింత నైపుణ్యం పెంపొందించుకొని జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మాతృనాయక్, సీఐ నర్సింహులు, కమిషనర్ సుదర్శన్, ఆబిద్ అలీ, మున్సిపల్ అధికారులు రాజు, శంకర్, రాకేష్ పాల్గొన్నారు.

**నేడు మాడుగులపల్లిలో సీఎం కప్ పోటీలు**

**వేములపల్లి (మాడుగులపల్లి) :** గ్రామాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించి వారిలోని ప్రతిభను వెలికితీయడానికి ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని మాడుగులపల్లి ఎంపీడీఓ తిరుమలస్వామి అన్నారు. గురువారం మాడుగులపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలోని సెవెంత్ డే స్కూల్‌లో నిర్వహించే మండల స్థాయి సీఎం కప్ పోటీల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీల్లో ఉత్తమ ప్రతిభ చాటిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంఈఓ వెంకటమ్మ, ఎస్ఐ కృష్ణయ్య, పీడీ రవీందర్ పాల్గొన్నారు.


దేవరకొండ : విజేతలతో ఎంపీడీఓ డానియల్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ


వేములపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ తిరుమలస్వామి

# ప్రయోగాల ద్వారా పాఠాలు బోధించాలి


ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న ఎస్ఈ రామకృష్ణారెడ్డి

**నాగార్జునసాగర్ :** మారుతున్న ప్రపంచంలో ప్రాథమిక దశనుంచే ప్రయోగాల ద్వారా విద్యార్థులకు విద్యనందించాల్సిన ఆవశ్యకత ఎంతో ఉందని తెలంగాణ జెన్‌కో ఎస్ఈ బి.రామకృష్ణారెడ్డి అన్నారు. నందికొండ పైలాన్‌లోని డీఏవి పాఠశాలలో ఇంటిగ్రేటెడ్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ ప్రదర్శనను తల్లిదండ్రులతో పాటు ముఖ్యఅతిగా హాజరైన ఎస్ఈ సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయోగాల ద్వారా బోధన జరిగితే విద్యార్థులకు అవగాహన, అనుభవంతో పాటు లక్ష్యాలు ఏర్పడుతాయన్నారు. ఈ ప్రదర్శనలో సైన్స్‌కు సంబంధించిన ప్రయోగాలతో పాటు తెలుగు, సాంస్కృతిక ప్రదర్శన, హిందీ భాషా, గణితానికి సంబంధించిన మోడల్స్, ఆంగ్లభాషకు సంబంధించిన వ్యాకర విశేషాల ప్రదర్శన, సాంఘీక శాస్త్రానికి అనుగుణమైన వాటర్‌ప్యూరిఫికేషన్,భూకంపలకు తట్టుకొని నిలిచే భవణాల మోడల్స్ తదితర మోడల్స్‌ను ప్రదర్శనకు పెట్టారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ వాసుదేవ్, పాల్గొన్నారు.

# వైద్యశిబిరాల ఏర్పాటు అభినందనీయం


మాజీ ఎమ్మెల్యేకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

**దేవరకొండ :** వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.గురువారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలా రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ, నీలా పాండరయ్య, నీలా రవికుమార్, గాజుల రాజేష్, చీదెళ్ల వెంకటేశ్వర్లు, కుమారపు మల్లయ్య, భాస్కరాచారి, కర్నాటి పురుషోత్తం , నిరంజన్, క్లబ్ సభ్యులు, వైద్యసిబ్బంది ఉన్నారు.

### ట్రాఫిక్ రూల్స్ పాటించకుంటే చర్యలు తప్పవు

**మిర్యాలగూడ అర్బన్ :** ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఇతర ప్రాయణికులకు ఇబ్బందులు కలిగించినట్లయితే చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ మోహన్‌బాబు హెచ్చరించారు. గురువారం పట్టణంలోని ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఈ నెల 18 నుంచి లోకల్ ఆటోలకు నిసి నంబర్ ఇవ్వనున్నట్లు దానికి సంబంధించి ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, సభ్యత్వ రశీద్‌ను తీసుకుని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయించుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంగించిన ఆటో డ్రైవర్లకు మొదటి తప్పుగా భావించి కన్సెలింగ్ ఇస్తామని, తిరిగి నింబంధనలు ఉల్లఘించినట్‌లెతై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఆటోలలో లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ ఆటో సంఘాల యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తపస్ ధర్మాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

**హాలియా :** హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 17న నిర్వహించనున్న తపస్ ధర్మాగ్రహ దీక్ష పోస్టర్‌ను గురువారం హాలియా పట్టణంలోని మానవ వనరుల కార్యాలయంలో ఎంఈఓ గుండా కృష్ణమూర్తి పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షుడు రేణికుంట్ల రాజశేఖర్ మాట్లాడుతూ పెండింగ్ బిల్లులు, డీఏలు, పీఆర్సీ అమలు చేయాలని కోరుతూ ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్మాగ్రహ దీక్షకు తపస్ సంఘం ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు గుర్రం ప్రభాకర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, చల్మారెడ్డిగూడెం కాంప్లెక్స్ హెచ్ఎం ప్రకాశ్, మండల బాధ్యులు అక్కయ్యబాబు, సుధాకర్‌రెడ్డి, పుష్పలత, ఉపాధ్యాయులు జితేందర్‌రెడ్డి, యాదయ్య, హరివర్ధన్, నరేష్, కృపాకర్‌రెడ్డి, లలిత్ మోహన్, నాగయ్య, సరిత, మమత, నిర్మలాదేవి, వినోద్, అఖిల, వసంత, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

# కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

**గుర్రంపోడు :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వి. వెంకటేశ్వర్లు కోరారు. గురువారం మండలంలోని చామలేడు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం వచ్చిన వెంటనే తేమను చెక్ చేసి త్వరగా కాంటాలు వేసి లారీల్లో మిల్లులకు తరలించాలని అన్నారు. అలాగే మండలంలోని పాల్వాయి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించారు. వివరాలను యాప్‌లో నమోదు ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి గ్రామ కార్యదర్శికి సూచనలు ఇచ్చారు. డీఎస్ఓ వెంట జిల్లా మేనేజర్ హరీష్ ఉన్నారు.


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఎస్ఓ

### బీజేపీ బూత్ కమిటీల నియామకం

**మిర్యాలగూడ టౌన్ :** పట్టణంలోని శాంతినగర్‌లో బీజేపీ బూత్ కమిటీ కమిటీల నియామకం గురువారం చేపట్టారు. 84వ బూత్ కమిటీ అధ్యక్షురాలిగా ఉప్పల సుజాతరెడ్డి, 85వ బూత్ అధ్యక్షుడిగా బాతరాజు శ్రీకాంత్, 86 బూత్ కమిటీ కమిటీ అధ్యక్షురాలిగా అభిమల్ల సంధ్యరాణిలను నియమించారు. వారికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు, పట్టణ అధ్యక్షుడు హన్మంతరెడ్డిలు నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బంటు సైదులు, నాగిరెడ్డి, వేణు, విజయలక్ష్మి, రామనర్సమ్మ, శివలీల, వెంకటేశ్వరీ, వెంకట్‌రెడ్డి, సుజాత, కార్తీక్, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రాజ్, మంగ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్ అభివృద్ధి పనులు పూర్తిచేయాలి


మాట్లాడుతున్న డబ్బికార్ మల్లేష్

**మిర్యాలగూడ అర్బన్ :** మిర్యాలగూడ మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు వెంటనే చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ అన్నారు. గురువారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ అర్బన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేటషన్ కింద మున్సిపాలిటీకి రూ.57 కోట్లు నిధులు మంజూరయ్యాయని , ఇప్పటికే టెండర్లు పూర్తి అయ్యాయని తెలిపారు. నేటి వరకు ఆ పనులు చేపట్టలేదన్నారు. అంతే కాకుండా అమృత్ పథకం కింద మంజూరైన 11మంచినటి ట్యాంకుల నిర్మాణం వెంటనే చేపట్టాలని, ఎన్ఎస్పీ క్యాంప్‌లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌నులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లు గౌతంరెడ్డి, గుణగంటి రామచంద్ర తదితరులున్నారు.

# కాపరులకు భూములు కేటాయించాలి

**పెద్దవూర :** జీవాలు మేసేందుకు గొర్రెలు, మేకల కాపరులకు భూములు కేటాయించాలని పీఎస్ఎం జిల్లా సహాయకార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య డిమాండ్ చేశారు. గురువారం పులిచర్లలో గొర్రెల, మేకల సంఘం కమిటీ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల జీవాలకు వచ్చే రోగాలను గమనించి మందులు సరఫరా చేయాలని కోరారు. రోగాలతో జీవాలు చనిపోతే ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

20మందితో సంఘం కమిటీ వేశారు. అధ్యక్షుడిగా ఈరబోయిన మారయ్య,కార్యదర్శులుగా ఈరబోయిన అనిల్, ముత్యాలు, ఉపాధ్యక్షులుగా గుండాల సత్తయ్య, కోశాధికారిగా బక్కతుంట్ల కొండలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో అంతయ్య, రమేశ్, చందు, వెంకటయ్య, వెంకన్న, ఈదయ్య, దుర్గయ్య, ఈస్మాయిల్, మల్లయ్య, గోపి, శంకరయ్య, పాల్గొన్నారు.


నూతనంగా ఎన్నికైన గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం కమిటీ సభ్యులు

### 18న ఎంజీయూలో మాదిగ విద్యార్థుల సదస్సు

**మిర్యాలగూడ టౌన్ :** నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో నిర్వహించే మాదిగ విద్యార్థుల సదస్సును విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ పిలుపు నిచ్చారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 30ఏళ్లుగా వర్గీకరణ కోసం మందకృష్ణమాదిగా పోరాడుతున్నాడన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలయ్యేంత వరకు ప్రతి విద్యార్థి ఉద్యమాల్లో క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. ఈ సదస్సును విజయవంతం చేసేందుకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఈఎఫ్, అనుబంధ సంఘాలు భారీగా తరలివచ్చి సదస్సును జయప్రదం చేయాలన్నారు. ఈ సదస్సుకు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎంఎస్ఎఫ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జీ నూకపంగు మోహన్, ఎంఎస్పీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మచ్చ ఏడుకొండలుతో పాటు పలువురు నాయకులు, విద్యార్థులు ఉన్నారు.

### తాగునీటి సమస్య పరిష్కారం దిశగా చర్యలు

**మిర్యాలగూడ :** దామరచర్ల మండలంలోని తిమ్మాపురం గ్రామపంచాయతీలోని ఎస్సీ కాలనీ, పడమటితండా, బీసీ కాలనీ, రెడ్డికాలనీలోని ప్రజల తాగునీటి సమస్యను తీర్చేందుకుగాను గురువారం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వెంకట్‌రెడ్డి, ఏఈఈ దినేష్‌లు గ్రామంలో పర్యటించి నీటి సమస్య పరిష్కారంపై అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో కోట ఈశ్వర్, ధనావత్ కిషన్‌నాయక్, బిల్ కలెక్టర్ కోట సైదులు, బాజీ లక్పతినాయక్, చత్రునాయక్ తదితరులు పాల్గొన్నారు.

### సోమరాజుకు నివాళి

**మిర్యాలగూడ అర్బన్ :** ఎంసీపీఐయూ పార్టీ నిర్మాతలలో ఒకరైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సోమరాజు పదో వర్ధంతిని ఆ పార్టీ నాయకులు గురువారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోమరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ..పార్టీ అభివృద్ధికి పాటు పడుతూనే పేదల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కాశి, రామాంజి, జ్యోతి, భరత్, రవి పాల్గొన్నారు.

### కఠిన చర్యలు తీసుకోవాలి

**దేవరకొండ :** మహారాష్ట్రలోని ఫర్బానీలో భారత రాజ్యాంగ ప్రతిని చించిన సోపన్ దత్తరావుపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన నాయకులు ఏకుల రాజారావు, చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం బహుజన వాదులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు పట్టణంలోని డా.బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. రాజ్యాంగ ప్రతిని చించడం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను అవమానపరిచినట్లేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో భాస్కరాచారి, చంద్రమౌళి, కృష్ణాచారి, జిల్లా రాములు, వెంకటే శ్వర్లు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.